

1968 D.
1015

పాటలు

పాట 1. పాడినవారు : సుశీల, బాలసుబ్రహ్మణ్యం.

రా వే :

డో : ఉహుఁ

స్త్రీ : మోహనమౌ వలవేసి
మనసే దోచవా
ముచ్చటగా చేరమని
నన్నే కోసరవా ||మో||

మెరసినది నీసొమ్మయి
చిననాటి యీ చెలిమి
వెల్లువలై పారినది
పల్లని నీకై నాకలిమి ||మో||

పురుషుడు : రమ్మంటే జవరాలా
వలచి కులకవా
ఇమ్మంటే నీవగలా.
తేనియ చిలకవా ||రమ్మం||

నగమూసి - పులకించి
మనసాడె - జలకములా
ఉప్పొంగె - మైకాన
ఉల్లమే - తనువే కోరినది.

ఇద్దరు : తారుణ్యం - అలరించి
తనివి - తీర్చుమా
అమృతము - కెరలించి
స్వర్గం - చూపుమా ॥ తా॥

పాట 2

పాడినవారు : ఎస్. జానకి.

తనబిడ్డమోము తెలిసినది తల్లికి
నేడు తల్లి మోము తెలిసినదా బిడ్డకి
కోటి మురిపాలె దొరికెనిదే తల్లికి
తన అమ్మ మొర జోలలాయె బిడ్డకి
నిదురపో - నిదురపో - నిదురపో - నిదురపో
మొక్కులే మొక్కితిని ముక్కోటి దేవులకై
మక్కువతో నినుగంటి నినుగంటి
ముద్దుబిడ్డ దూరాన తల్లిప్రేమ వేరాయె
శోకము నేనైతి నేనైతి
నిదురపో - నిదురపో - నిదురపో - నిదురపో
ప్రేమతో గుడికట్టి నోములే ఒడికట్టి
దేవత నేకంటి నేకంటి
దేవత మొకచోట దేవత ఒకచోట
దీవన ఇటులాయె ఇటులాయె
నిదురపో - నిదురపో - నిదురపో - నిదురపో

పాట 3.

పాడినవార్లు : సుశీల.

వలపుల నదిలో పరువపు వరద
పడితిని నేనొక సారి

మెరుపుల వెలుగై సొంపుల జిలుగై
మిల మిల లాడితి కోరి ||పల||

ఆతని సొగసు ఆరని తళుకు
ఆశలు ఎన్నో ఊరె
వెన్నెల వెగటై పువ్వులు కటువై
గాలులు వెచ్చగ తోచె ||పల||

పొంకములన్నీ అల్లరి చేసి
చూపులె తూపులు వేసె
ఊహల కలలో ఊయల లూచి
మనువే ఎవరో కోరె ||పల||

పాట 4. పాడినవారు : ఘంటసాల, సుశీల.

పురుషుడు : ఆడుచు ఉందాం
హాయిగ ఉందాం
ఆ నింగిని ఉందామా

అల్లరి ఆశ పొంగుసుమా!
నవ్వున తేనే ఒలుకుసుమా!
చక్కిలి గింతలు చక్కని వింతలు
సోకిన స్వర్గం దిగునుసుమా

స్త్రీ : చల్లగ వెళదాం
మెల్లగ వెళదాం
నవ సీమకు వెళదామా

తుమ్మెద వాలని మల్లికనో
మబ్బులు చూడని జాబిలినో
కానుక గొనుము మాలికగొనుము
కన్నియ మదిలో నెల కొనుము

ఇద్దరు : పూచిన వనము
రేగిన మదము
అనురాగమె సుఖమయము

పాట 5. పాడినవారు : యల్. ఆర్.

చుక్కలా రాజువని - చక్కని చుక్క మరి
నిన్నెతా వలచె - అందమె నీవశము

కలిమిని ఇత్తువని - కష్టాని సరసమని
మగసిరి మధురమని - సుఖనిధి కోరినది
ఊరించే - అలరించే
కోరతీర్చె - అందమె - నీవశము

చెక్కిలి ఎర్రపడ - కౌగిలి ఆశపడ
పెదిమలు అదిరిపడ - తుళ్ళిపడు పరువములు
కలలన్నీ అలలాయె
మనసైన - అందమె - నీవశము

కాంతి ప్రింటింగ్ ప్రెస్, విజయవాడ-2.

తారాగణం

కె. ఆర్. విజయ, మాలతి, మనోరమ, విమల.

ఆనంద్, రవిచందర్, మనోహర్, నాగేష్.

టెక్నీషియన్స్

కథ	మారా
మాటలు, పాటలు	ఆత్రేయ
సంగీతం	వర్యం. పార్థసారథి
కెమేరా	జాన్. కృష్ణ
ఎడిటింగ్	ఎస్. జి. బాలరాజు & ఎం. బాబు
కళ	[illegible]
నృత్యాలు	[illegible]
స్టంట్స్	[illegible]
స్టిల్స్	[illegible]
ప్రాసెసింగ్	[illegible]
స్టూడియోలు	[illegible]
శబ్దం	ఆర్. కృష్ణన్. - జగ్గు
ప్రోసెసింగ్	[illegible]
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	[illegible]

ప్లేబాక్

ఘంటసాల - సుశీల

బాలసుబ్రహ్మణ్యం, ఎస్. జానకి, ఎల్. ఆర్. ఈశ్వరి

నిర్మాత : దర్శకత్వం :

బి. హెచ్. రామలింగరాజు మారా

పూర్ణా రిలీజ్